www.prajasakti.com
# ప్రజాశక్తి
శనివారం 8 జూన్ 2024
5
అన్నమయ్య



## వినయ్ కుమార్‌కు పురస్కారం

ప్రజాశక్తి-రాయచోటి

హైదరాబాద్‌లోని శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో శ్రీలంబోదర కల్చరల్ అకాడమి వారు ఘనంగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా వారి తల్లిదండ్రులు, ముఖ్య అతిథుల చేతుల మీదుగా డాక్టర్ అబ్దుల్ కలాం యువ కెరటం ట్రస్ట్ డైరెక్టర్, యూత్ ఐకాన్ వినయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పురస్కారం 2024 అందుకున్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవ కార్యక్రమాలు, విద్యార్థులు, యువత కోసం ఉచితంగా చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి లంబోదర కల్చరల్ అకాడమీ వారు తెలంగాణ రాష్ట్ర పురస్కారాన్ని అందించారన్నారు. ఈ పురస్కారాన్ని తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, లక్ష్మీ చేతుల మీదుగా సంస్థ వారు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.


పురస్కారం అందుకుంటున్న వినయ్‌కుమార్

# అప్రజాస్వామిక విధానాలతోనే వైసిపి ఓటమి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు**

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఐదేళ్ల పాటు వైసిపి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలు, నిర్ణయాలు తీసుకొని ప్రజలు, కార్మిక, కర్షకులు, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయడం వలనే ఘోర ఓటమి చవిచూసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమీక్షతో పాటు జిల్లాలోని ఖరీఫ్ సీజన్‌లో రైతాంగ వ్యవసాయ, కార్మికుల ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు నష్టం కలిగించే ఇసుక, మద్యం మాఫియా, కొండలు, గుట్టలు, భూకబ్జాలు మంత్రులు, ఎమ్మెల్యేల మాఫియా వంటి ఎన్నో ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలను విసిగించాయని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టపరిహారం, విద్యార్థులకు వసతి దీవెన డబ్బులు 3 సంవత్సరాలు పెండింగ్ పెట్టడం, ధరలకు అనుగుణంగా మున్సిపల్ కార్మికులు, అంగన్వాడీ, ఆశా, ఎఎన్ఎంలు సమ్మె చేస్తే జీతాలు పెంపకపోగా వారి చేత కన్నీళ్లు పెట్టేలా వ్యవహరించిందన్నారు. పండ్ల తోటల పెంపకాలకు డ్రిప్ ఇరిగేషన్ తీసేసిందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం వైసిపిని చూసి పాఠాలు నేర్చుకొని ప్రజాసంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి పరిశ్రమలు, వ్యవసాయ అభివృద్ధికి నదీజలాలు కేటాయింపులపై దృష్టి పెట్టాలని సూచించారు. లేకపోతే రాబోయే రోజుల్లో వైసిపికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు డి.వెంకట్రామయ్య సి.రవికుమార్ ఎ.రామాంజులు పాల్గొన్నారు


సమావేశంలో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

# టిడిపి పాలనలోనైనా ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

**- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి**


తులసిరెడ్డిని సన్మానిస్తున్న వైఎస్ఆర్ జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న నూతన టిడిపి పాలనలోనైనా కడప ఉక్కు పరిశ్రమను నిర్మించాలని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో తులసిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలపై, భవిష్యత్తు ప్రణాళికపై చర్చించారు. అనంతరం తులసిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు కడప జిల్లాలో నిరుద్యోగ యువత పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కావాలన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన అన్ని హంగులు జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కావాల్సిన భూమి ఉందని తెలిపారు. నీటి సరఫరాకు సంబంధించి గండికోట, మైలవరం, బ్రహ్మసాగర్, సోమశిల రిజర్వాయర్లు ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ సరఫరాకు చెందిన ముద్దనూరు థర్మల్ పవర్ ప్లాంట్ ఉందని చెప్పారు. మోడీ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ కేంద్రంలో బిజెపికి సొంతంగా పూర్తి మెజార్టీ ఉన్నందున చంద్రబాబు ప్రయత్నం ఫలించలేదని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని చెప్పారు. బిజెపికి కేంద్రంలో సొంతంగా పూర్తి మెజారిటీ లేక పోవడంతో టిడిపిపై ఆధారపడిందని చెప్పారు. ఇప్పుడైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు..

# మమ అనిపించారు!

**పూర్తి స్థాయిలో హాజరుకాని సభ్యులు**

**సమస్యల పరిష్కారానికి కనిపించని చొరవ**

**ఇదీ జడ్పీ స్థాయి సంఘాల సమావేశం తీరు!**

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన స్థాయి సంఘాల సమావేశాలు మమ అనిపించేలా ముగిశాయి. పూర్తి స్థాయిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు హాజరు కాకపోవడం, హాజరైన వారిలో కొందరు మాత్రమే సమస్యలు ప్రస్తావించడం గమనార్హం. జెడ్‌పి వైస్ చైర్మన్ బాలయ్య అధ్యక్షతన జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలయ్య శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యవసాయశాఖ మొదలుకుని రిజిస్ట్రేషన్లశాఖతో సమావేశం ముగించారు. ఉదయం 10 గంటల నుంచి 11.40 గంటల వరకు నడిచింది. ఈ లెక్కన 1.40 గంటలకు సమావేశం ముగియడం గమనార్హం. ఉదయం వ్యవసాయ శాఖ సమీక్ష సందర్భంగా హాజరైన వ్యవసాయ శాఖ అధికారులు వరి సబ్సిడీ విత్తనం సరఫరా గురించి పోరుమామిళ్ల జడ్‌పిటిసి ప్రస్తావించగా సమాధానం దాటవేత ధోరణిలో వ్యవహరించారు. పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల్లో తాగునీటి సమస్య, పోరుమామిళ్ల ప్రధాన రహదారి పనుల నిర్లక్ష్యంపై నిలదీశారు. దీనికి పంచాయతీరాజ్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్పందించి రూ.25 కోట్లతో కాంట్రాక్టర్ పనులు చేపట్టారని, రూ.తొమ్మిది కోట్ల మేరకు బిల్లులు చెల్లింపుల్లో చోటుచేసుకున్న నిర్లక్ష్యం, 200 మీటర్ల మేర కోర్టు కేసుల వ్యవహారం ఉండడంతో పెండింగ్‌లో పడిందని వివరించారు. బిసి హాస్టల్ అద్దెల చెల్లింపు వ్యవహారం, సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహించే హాస్టల్ ఏర్పాటుపై ప్రశ్నించారు. బిసి సంక్షేమశాఖ అధికారి బ్రహ్మయ్య స్పందించి ఆర్నెళ్ల కిందట బిసి హాస్టల్ అద్దెలన్నిటినీ చెల్లించేశామని వివరించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ఏర్పాటు అంశంపై ప్రభుత్వానికి రాశామని, ప్రభుత్వ ఆమోదం లభించిన వెంటనే హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పోరుమామిళ్ల జడ్‌పిటిసి మినహా మిగిలిన ప్రజాప్రతినిధులు ప్రశ్నలు అడగకపోవడం, జిల్లా అధికారులు శాఖల యొక్క ప్రోగ్రెస్‌ను చదివిన అనంతరం ప్రజాప్రతినిధుల సందేహాలకు సమాధానం చెప్పడం పరిపాటి. ఇటువంటి సంప్రదాయం కనిపించకపోవడం విస్మయం వ్యక్తమైంది.


సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి వైస్ చైర్మన్ బాలయ్య

# జడ్పీ చైర్మన్ 'ఆకేపాటి' రాజీనామా

**వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌కు రాజీనామా లేఖ అందజేత**


రాజీనామా లేఖను వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్‌కు అందజేస్తున్న ఆకేపాటి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి రాజీనామా చేశారు. ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయ్‌రామరాజు కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి తరుపున రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి గెలిచిన సంగతి తెలిసిందే. జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే పదవుల్లో ఏదైన ఒక పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితుల్లో నేపథ్యంలో రాజీనామా చేశారు. 2021 సెప్టెంబర్ ఐదువ తేదీ నుంచి నేటి వరకు సాగిన జిల్లా పరిషత్ చైర్మన్ ప్రస్థానం ముగిసింది. ఆయన స్థానంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పి.బాలయ్య ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. తాజా జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పి.బాలయ్య అధ్యక్షత వహించడం గమనార్హం.


మాధవిని సన్మానిస్తున్న బలిజ సేన నాయకులు

## కడప ఎమ్మెల్యే మాధవికి ఘన సన్మానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిని శుక్రవారం బలిజ సేన నాయకులు కడపలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బలిజ సేన నాయకులు మాట్లాడుతూ మాధవి తెలుగు దేశం పార్టీ నుంచి పోటీ చేసి కడప నడిబొడ్డున అరాచక శక్తుల మెడలు వంచి 30 ఏళ్ల చరిత్రను తిరగరాయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బలిజ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి మస్తాన్, రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట గీతాంజలి విద్యా సంస్థల అధినేత ఎస్వీ రమణ, మహిళా కార్యదర్శి రెడ్డిరాణి, ఎద్దుల అనంతరాయులు, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధ్యక్షులు మురళీకృష్ణ, కె.ఎస్.నరసింహ, ఉపాధ్యక్షులు అబ్బిగారి గోపాల్, రైల్వేకోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవిచంద్ర, నీలిఈశ్వరయ్య పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఈ నెల 12వ తేదీన టాటా సిమెన్స్, సిఎస్ఆర్ ఇనిసియేటివ్ వారి సహకారంతో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యాంపస్ రిక్రూట్మెంట్, జాబ్‌మేళాలో 11 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని చెప్పారు. ఐటిఐలో ఎలక్ట్రీషియన్, మెకానికల్ మోటార్ వెహికల్, ఫిట్టర్, సివిల్, వెల్డర్, మెకానికల్ డీజిల్, కంప్యూటర్స్ మొదలగు ట్రేడులలో ఉత్తీర్ణులైన, ఎఐటిటి ఆగస్టు 2024లో పరీక్ష రాయనున్న విద్యార్థులు సైతం ఈ జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 10 గంటలకు విద్యార్హత సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఫోటోలతో హాజరుకావాలన్నారు. ఈ జాబ్‌మేళాలో సంస్థ ప్రతినిధులతో పాటు టాటా స్ట్రైవ్ నుండి సీనియర్ ప్రాజెక్ట్ కన్సెల్టెన్సీ మేనేజర్ మార్కండేయులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు రాజంపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం మెయిన్ స్ప్రింగ్ సిఇఒ, ఎమ్‌డి కె.బసప్ప ఫార్మా డి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వక్తగా పాల్గొన్న కె.బసప్ప క్లినికల్ రీసెర్చ్ విభాగంలో క్లినికల్ రీసెర్చ్ కో-ఆర్డినేటర్, క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్ అను ఉద్యోగాలలో ఎలాంటి సేవలు అందించాలో విద్యార్థులకు తెలిపారు. ఫార్మకో విజిలెన్స్ విభాగం, క్లినికల్ డేటా మేనేజ్మెంట్, సైంటిఫిక్, మెడికల్ రైటింగ్, హీఓర్ హెల్త్ ఎకనామిక్స్ అవుట్ కం రీసర్చ్ మొదలగు విభాగాలలో ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ క్లినికల్ ట్రైన్ మేనేజ్మెంట్, కాంపిటీటివ్ ఇంటలిజెన్స్, డేటా సైన్స్, క్లినికల్ సాస్, వంటి ఉద్యోగాలపై వాటి యొక్క అర్హతలు, పూర్వ అనుభవం గురించి వివరించారు. వీరు ఔషధ పరిశోధనలు, క్లినికల్ డెవలప్మెంట్, రోగితో అనుసంధానమై దుష్ఫలితాలు, సత్ఫలితాలు అందిస్తున్న మందులను మార్కెట్లోకి విడుదల చేసిన తర్వాత ఎలా వినియోగించాలో వివరించారు. ఉద్యోగ సాధనకు నియామకాల్లో రాత పరీక్షలో ఎలాంటి ప్రశ్నలు అడుగుతారో తెలిపి అదే విధంగా మౌఖిక పరీక్షలో విద్యార్థులు ఎలా ప్రదర్శించాలో ఆన్‌లైన్ పద్ధతి, ఆఫ్‌లైన్ విధానం రెండిటిపై చక్కగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ బృందం సభ్యులు డాక్టర్ ఎం.శిరీష, డాక్టర్ డి.గిరిరాజశేఖర్, డాక్టర్ హంజాబేగ్, డాక్టర్ ఎం.ప్రమోద్ కుమార్, డాక్టర్ మణిదీప్, కళాశాల ఫార్మా డి విద్యార్థులు, ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల కార్యదర్శి సి.గంగిరెడ్డి, కోశాధికారి సి.అభిషేక్‌రెడ్డి, వైస్ చైర్మన్ సి.ఎల్లారెడ్డి, చైర్మన్ సి.రామచంద్రరెడ్డి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని అభినందించినట్లు ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు.

# పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం

**- డిఆర్‌పిల శిక్షణలో డిఇఒ శివప్రకాష్‌రెడ్డి**

ప్రజాశక్తి-రాయచోటి

ప్రాథమిక విద్యలో పునాది అభ్యసనానికి ఎంతో ప్రాధాన్యం ఉందని, తెలుగు, గణితంలో పునాది అభ్యసనంతోనే ప్రాథమిక విద్య బలోపేతం అవుతుందని అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి డైట్ కళాశాలలో గురువారం, శుక్రవారం జరిగిన రెండు రోజులు డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ (డిఆర్‌పి)లకు శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా గతేడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి (అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంలో పునాది) 60 రోజుల సర్టిఫికేట్ కోర్సులో భాగంగా డిఆర్‌పిలకు శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. తిరిగి జిల్లాలోఎంపికైన 90 మంది డిఆర్‌పిలకు రెండు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన శిక్షణ పొందిన డిఆర్‌పిలు తిరిగి మండల స్థాయిలో రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించిన తేదీల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మొదటి రోజు స్టేట్ అబ్జర్వర్‌గా గిరిబాబు యాదవ్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. కీ రిసోర్స్ పర్సన్స్ (కెఆర్‌పి)లుగా ఉపేంద్ర కుమార్, శ్యామలదేవి, డైట్ లెక్చరర్ రెడ్డయ్య వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి రెండు రోజుల నుంచి అక్కడే ఉండి అన్ని వసతులు కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు పి.నాగరాజు, ఆంజనేయులు కోర్స్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. డైట్ లెక్చరర్లు శివ భాస్కర్, పిఎస్ఎండి అసదుల్లా, నాగరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జి.షమీవుల్లా ఖాన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

# ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి : పిడిఎస్‌యు



నిరసన తెలుపుతున్న పిడిఎస్‌యు నాయకులు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండల వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతూ విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ అమ్మకాలు నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఇఒ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలోని ప్రయివేట్ పాఠశాలలు విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, రకరకాల పేర్లతో తల్లిదండ్రులను ఆకర్షింపజేసి వారి నుంచి అడ్మిషన్ ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పుస్తకాలు, యూనిఫామ్, టై, లాంటివి కూడా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్లు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలు అమ్మకానికి పెట్టారన్నారు. ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలమయ్యారని తెలిపారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిఒ నెంబర్ 42 చెబుతున్నా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని తెలిపారు. యాజమాన్యం 1-1-1994 జిఒ నెంబర్ 1 ప్రకారం పాఠశాల యాజమాన్యం ఐదు శాతం లాభాలు మాత్రమే ఆశించి 50 శాతం ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలని జిఒ చెబుతోందని, ప్రయివేట్ పాఠశాలలు జిఒ నిబంధనలను తుంగలోకి తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్ కోసం డొనేషన్లు రూ.3500 నుంచి రూ.ఆరు వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఎటువంటి వస్తువులు విక్రయించకూడదని అడ్మిషన్లు ఫీజు తీసుకోకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని, అక్రమ అడ్మిషన్లను అరికట్టాలని, గుర్తింపు లేని విద్యా సంస్థలపై క్రిమినల్, చీటింగ్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మండల, జిల్లా విద్యా ఉన్నతాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలల యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పిడిఎస్‌యు మండల అధ్యక్షులు హరి, నితిన్, నాయకులు చక్రవర్తి, ఉపేందర్, మహేష్ బాబు, సుమంత్ పాల్గొన్నారు.

# మెగా డిఎస్‌సి హామీని నిలబెట్టుకోవాలి : డివైఎఫ్‌ఐ

**ప్రజాశక్తి- కడప అర్బన్ :** రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు కాబోతున్న ప్రభుత్వం కూటమి ఇచ్చిన హామీ మెగా డిఎస్‌సిపై మొదటి సంతకం హామీని అమలుపరచాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్‌ఐ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. శుక్రవారం పాత బస్టాండ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కూటమికి అధిక మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలుపునిచ్చారని తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్‌సిపై తొలి సంతకం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న చంద్రబాబునాయుడు మెగా డిఎస్‌సిపై తొలి సంతకం పెట్టి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కలను సాకారం చేయాలని కోరారు. గత ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డిఎస్‌సి కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేసిందని పేర్కొన్నారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ అమలు చేయకుండా మోసం చేశారని తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతీ, యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో ఓటు ద్వారా గత ప్రభుత్వాన్ని సాగనంపారన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వమైనా నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన నిలబడాలని కోరారు. సమావేశంలో నాయకులు అంజి పాల్గొన్నారు.

## ఎఫ్‌ఎయూలో నేరుగా ప్రవేశాలు

**- ఏడీ సెట్-24 చైర్మన్, కన్వీనర్**

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించాల్సి ఉన్న ఏడీసెట్-2024 (ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఏడీసెట్-24 చైర్మన్ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్, కన్వీనర్ ఆచార్య ఇ.సి.సురేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. విశ్వవిద్యాలయంలోని బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సులో భాగంగా పెయింటింగ్, స్కల్ప్చర్, ఆనిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, బి.డిజైన్ (ఇంటీరియర్ డిజైన్) కోర్సుల్లో ప్రవేశాలకు ఏప్రిల్ 22న నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు తగినంత సమయం ఇచ్చామన్నారు. అయితే కొన్ని విభాగాల్లో ఆశించిన మేర దరఖాస్తులు రాకపోవడంతో, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ మేలు చేయాలన్న ఉద్దేశ్యంతో ఏడీసెట్-24ని రద్దు చేసి, డైరెక్ట్ అడ్మిషన్లు నిర్వహించేందుకు నిర?యం తీసుకున్నామన్నారు. ఈ విషయాన్ని ఏపీ ఉన్నత విద్యామండలి దృష్టికి తీసుకువెళ్లగా ఏడీసెట్-24 ఎంట్రెన్స్ టెస్ట్ ని రద్దుచేసేందుకు అనుమతించారన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ వారి అర్హత మార్కులు (ఇంటర్మీడియట్/డిప్లొమా), రోస్టర్, మెరిట్ ఆధారంగా నేరుగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూలును వచ్చేవారంలో విడుదల చేసి పదిరోజుల్లోపు ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. ఏడీసెట్-24కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు లోనుకావాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన ప్రతి అభ్యర్థికి సంబంధిత సమాచారాన్ని ఫోన్ ద్వారా, పత్రికల ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

## రేపు ఉచిత గుండె వైద్య శిబిరం


ప్రజాశక్తి-పీలేరు

ఈ నెల 9వ తేదీన తమ ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరం చేపట్టనున్నట్లు పీలేరులోని ఎస్.కె.ఆర్,హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఎస్.కె.ఎం.బాష తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల గుండె జబ్బుతో మృతి చెందిన తన సోదరుడు ఎస్.కె.ఆసిఫ్ బాష జ్ఞాపకార్థం ఈ ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. మదనపల్లెలోని ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఎస్ఆర్ బాష ఆధ్వర్యంలో జరిగే ఉచిత వైద్య శిబిరంలో రోగులకు రక్తపోటు, మధుమేహ పరీక్షలు, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ కౌంట్, ఇసిజి, 2డి ఎకో, ఇది వరకే గుండె జబ్బులు ఉన్నవారికి సలహాలు, సూచనలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 9వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు 6305259660 సెల్ నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన 'మిట్స్' విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్)లో మూడవ సంవత్సరం చదువుతున్న ఎల్.సాహితీ, ఎన్.సాయి కుముదిని, జి.తోరణి, పి.పూజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కెలాలో 60 రోజుల ఇంటర్న్‌షిప్‌ని విజయవంతంగా పూర్తి చేసారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ విద్యార్థులు 'గంగా నదిలో కరిగిన ఆక్సిజన్ అంచనా' అనే పేరుతో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పనిచేశారని తెలిపారు. వీరికి డాక్టర్ ఎన్.కోమల్ కుమార్ గైడ్‌గా వ్యవహరించారు. ఈ రియల్ టైమ్ ప్రాజెక్ట్‌ను విజయవంతగా పూర్తి చేసిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.


ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులతో ప్రిన్సిపల్ యువరాజ్



మోక్షితను సన్మానిస్తున్న యాదవ ఉద్యోగ సంఘం నాయకులు

## నీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థికి సత్కారం

**ప్రజాశక్తి-కలికిరి**

నీట్ అత్యుత్తమ ప్రతిభ చూపిన మోక్షిత యాదవ్‌ను యాదవ ఉద్యోగ సొసైటీ నాయకులు మెమొంటో అందించి సత్కరించారు. స్థానిక మండల కేంద్రం కలికిరిలో నివాసం ఉంటున్న ఈశ్వరయ్య అనే రైతు కుమార్తె మోక్షితయాదవ్ నీట్ ఫలితాల్లో 583 మార్కులు సాధించి బిసి కేటగిరీలో 40 వేల ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా యాదవ ఎంప్లాయిస్ సొసైటీ తరపున జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్‌యాదవ్ బృందం అభినందించి మొమెంటో, సర్టిఫికేట్ ఫైల్, రూ.1000నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ విద్యార్థులు పోటీ పరీక్షలు కు సిద్ధమయేవారికి తగిన స్టడీ మెటీరియల్ అందజేసి ప్రోత్సహిస్తామని, విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్దన్ యాదవ్ , వెంకటస్వామి యాదవ్, కృష్ణ మూర్తి మరియు మురళీ యాదవ్ అమ్మాయి తల్లిదండ్రులు ఈశ్వరయ్య ,రాధలు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**ప్రజాశక్తి-వీరబల్లి**

రాష్ట్రంలో కూటమి విజయం సాధించిందని ఎన్‌టిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు, శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అక్కడ నుంచి శాంతియుత బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ లో బాణ సంచా పేలుస్తూ, కేక్ కట్ చేసి పంచి సంబరాలు చేసుకున్నారు.అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ నాలుగోసారి ముఖ్యమంత్రి అవుతున్న చంద్రబాబుకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో గెలిచిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలిపారు. పార్టీకి, ప్రజలకు సేవ చేయడానికి మేమంతా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పవన్‌కుమార్, మండల నాయకుడు చాన్ బాషా, జనసేన మండల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, తెలుగు యువత అధ్యక్షుడు వెంకటరమణ, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి సాయిరాజు, మస్తాన్, నాని, దినేష్, సాయి, సుధీర్, బాలాజీ, చిరంజీవి, ఆసీఫ్, సురేష్, విష్ణు, హరి, వినోద్, హరీష్ పాల్గొన్నారు.



సంపు వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

## తాగునీటి కోసం ఆందోళన

**ప్రజాశక్తి-ఎర్రగుంట్ల**

మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో గత రెండు మూడు రోజులుగా తాగునీరు రావడం లేదని ప్రభుత్వ పాఠశాల వద్దనున్న తాగునీటి సంపు వద్ద శుక్రవారం గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ పంచాయితీ నుంచి జీతం తీసుకుంటూ విధులకు హాజరు కాకుండా, పంచాయితీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికునిచే సంపు నుంచి నీరు వదిలే పని చేయిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామ ప్రజలు పంచాయితీ కార్యాలయం వద్దకు వెళ్లి తాగునీరు రావడంలేదని అడుగగా మనిషిని పంపాను అతనిని అడగండంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. అధికారులు,నాయకులు అతనిపై చర్యలు తీసుకోని గ్రామానికి నీటి కష్టాలు లేకుండా చూడాలని, కొత్త సంపు ఆపరేటరను నియమించాలని కోరారు.

## టిడిపి విజయోత్సవ సంబరాలు

**ప్రజాశక్తి-కడప అర్బన్**

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధించడంతో నగరంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఎన్‌టిఆర్ కూడలిలో విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, రాష్ట్ర నాయకులు హ ప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డప్పు మోతలు, పటాసుల శబ్దాలతో ఎన్‌టిఆర్ కూడలి పండుగ వాతావరణ సంతరించుకుంది. తీపిని పంచిపెట్టి, విజయ ఆనందంలో నాయకులు, కార్యకర్తలు మునిగి తేలారు. ఈ సందర్భంగా బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రభంజనం తిరిగి వచ్చిందన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశిస్తే ఎస్‌సి, ఎస్‌టిలపై కేసులు పెట్టి అక్రమ అరెస్టులతో జైళ్లకు పంపి భయపెట్టారని అన్నారు. ప్రజాస్వామ్యంలో నియంత పాలనకు తావు ఉండదని అన్నారు. కడపలో రెడ్డప్ప గారి మాధవి గెలుపు అభివృద్ధికి మలుపు అన్నారు.

## 'వరద'కు మంత్రి వర్గంలో చోటివ్వాలి

**ప్రజాశక్తి-ప్రొద్దుటూరు**

అత్యధిక మెజార్టీతో గెలుపొందిన చంద్రబాబునాయుడుకు, పవన్‌కళ్యాణ్‌కు కడప జిల్లా ఎస్సీసెల్ ఆర్గనైజింగ్ మాజీ కార్యదర్శి పబ్బతి దేవదాస్ శుభాకంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రొద్దుటూరు నుంచి ఆరవసారి ఎమ్మెల్యేగా గెలిచిన నంద్యాల వరదరాజులరెడ్డికి మంత్రి వర్గంలో చోటివ్వాలని కోరారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి స్థానికంగా పెద్దాయనగా పిలువబడే వరదకు మంత్రిగా అవకాశం ఇవ్వాలన్నారు. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రొద్దుటూరు మంత్రి పదవికి నోచుకోలేదని ఈ సారి ఆ లోటును తీర్చాలని కోరారు.

## దుష్ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ప్రజాశక్తి-కమలాపురం/వల్లూరు**



ఎస్ఐ వెంకటరమణ

వల్లూరు మండలంలో రాజకీయ పార్టీల గురించి ఒకరిపై ఒకరు వ్యక్తిగత విషయాల గురించి సోషల్ మీడియాలో దుష్ప్రచారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వల్లూరు ఎస్ఐ కత్తి వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం వల్లూరు పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఒకరిపై ఒకరు అసభ్యకరంగా మాట్లాడుతూ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వలన ఎస్పి సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు వారిపై చట్టపరంగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో రాజకీయ పార్టీల గురించి వ్యక్తిగత విషయాల గురించి అసభ్యకరంగా మాట్లాడటం వాటిని సోషల్ మీడియాలో వాట్సప్ గ్రూప్‌లో వీడియోలు పోస్ట్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని రౌడీషీటర్లుగా కేసు నమోదు చేసి బైండోవర్ చేస్తామని చెప్పారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎవరికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

### - విద్యార్థులకు బహుమతులు ప్రదానం



కలకడ : ప్రశంసా పత్రాలను చూపుతున్న విద్యార్థులు

**ప్రజాశక్తి -బి.కొత్తకోట**

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో మే 15వ తేదీ నుండి ఈనెల7వరకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం అట్టహాసంగా ముగిశాయి.ముఖ్య అతిథులుగా ఎంఇఒలు రెడ్డిశేఖర్, భువనేశ్వర్ చారి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శీను నాయక్, బాలికల పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్,ముఖ్య అతి థులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా ముండలు విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ మాట్లాడుతూ పిల్లలు చిన్నతనము నుండి గ్రంథాలయాలను వినియోగించుకోవడం వలన ఎంతో విజ్ఞానవంతులు అవుతారన్నారు. అనంతరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శీనునాయక్ మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు బయట తిరగకుండా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్నందుకు పిల్లలందరినీ అభినందించారు. బాలికల పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ మాట్లాడుతూ ఇటువంటి వేసవి శిక్షణ శిబిరాలు పిల్లలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.బాలికోన్నత పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో నిర్వహించిన వివిధ రకాల అంశాలు పోటీలు నిత్యజీవితంలో కూడా అవలంబిస్తూ ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎం.తులసి నాయక్ మాట్లాడుతూ ఇప్పటివరకు వేసవి శిక్షణ శిబిరాలు పాల్గొన్న విద్యార్థులు అందరికీ గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవా లన్నారు. పిల్లల తల్లిదండ్రుల ద్వారా కూడా సభ్యత్వం తీసుకుంటే గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను విరామ సమయంలో ఇంటి వద్దకు తీసుకెళ్లి చదువుకొనుటకు వీలవుతుందన్నారు. ఈ వేసవి శిక్షణ శిబిరాలలో పిల్లలకు ప్రత్యేకంగా రూ.50కే సభ్యత్వం కల్పించబడునని తెలియజేశారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు ముఖ్య అతిథులచే ప్రదానం చేశారు. **వీరబల్లి :** విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞాన సంపదను పెంచుకో వాలని ఎంపిడిఒ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వీరబల్లి గ్రంథాలయంలో శుక్రవారం సమ్మర్ క్యాంపు శిక్షణ కార్యక్రమాలు ముగిసినట్లు గ్రంథాలయాల శాఖ అధికారిని విజయకుమారి తెలిపారు.విద్యార్థులచే పెద్ద బాలశిక్షలో వివిధ అంశాలను చదివించినట్లు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ, పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ హాజరయ్యారు. చిత్రలేఖనం, ఎస్సే రైటింగ్ తదితర అంశాలలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, టిఫిన్ బాక్సులు అందించారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లె శాఖ గ్రంథాలయంలో మే నెల 5 నుంచి ఈనెల 7 వరకు కొనసాగిన ఉచిత వేసవి శిక్షణా తరగతులు ఘనంగా ముగిశాయి. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇఒ ప్రభాకరెరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకుంటే జ్ఞానాన్ని గడించవచ్చునని సూచించారు. శాఖ గ్రంథాల యంలో వేసవి శిక్షణ తరగ తులను విజయవంతంగా నిర్వహించిన గ్రంథాలయ అధికారిణికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి సేవలు అందించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్ మునిరత్నం మాట్లాడుతూ గ్రంథాలయ సేవలను విద్యార్థులు యువతతో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుమునిగోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి దేవాలయాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉంటూ పుస్తకాలు చదవడం అలవర్చు కుంటే మంచి భవిష్యత్తుతో పాటు జ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునన్నారు. గ్రంథాలయ అధికారిని ఆర్.వసంత కుమారి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలను ఊర్లకు పంపకుండా శిక్షణ తరగతులకు పంపించి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుచే విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది దాతలు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్రాంత బ్యాంకు మేనేజర్ తిరుపతిరావు, విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి, మరసం ప్రధాన కార్యదర్శి యుగంధర ఆచారి, ప్రముఖ నవల రచయిత టిఎస్‌ఎ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, విశ్రాంత హెచ్.ఎం నాగరాజు, విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డప్ప, వినోద్ కుమార్, డ్యాన్స్ టీచర్ సరస్వతి పాల్గొన్నారు. **కలకడ:** మండల కేంద్రమైన కలకడ గ్రంథాలయ శాఖలో వేసవి శిక్షణ తరగతులు గత నెల 15వ తేదీ నుండి నిర్వహించి ఈనెల 7వ తేదీకి ముగించినట్లు తెలిపారు.గ్రంథాలయం శిక్షణ తరగతులకు విద్యార్థులు ప్రతిరోజు వచ్చే పుస్తకాల పఠనం, చిత్రలేఖనం, క్విజ్, ఆటపాటలు, పుస్తకాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి తెలిపారు. వీటిలో గెలుపొందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, మెమొంటోలు, బహుమతులను ప్రదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నట్లు తెలిపారు. **చిన్నమండెం :** మండలకేంద్రంలోని గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం ముగిసినట్లు గ్రంథపాలకుడు ఆంజనేయులురెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథలు చదివించడం ఆటలు ఆడించడం క్యారమ్ బోర్డు, చెస్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక పాఠకులు, గ్రంథపాలకుడు ఆంజనేలు రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



వీరబలి: విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ఎంపిడిఒ రామచంద్రారెడ్డి

## బిసిజి టీకాతో క్షయ లేని సమాజం : డాక్టర్ ప్రత్యూష



బిసిజి టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**ప్రజాశక్తి-నిమ్మనపల్లి**

బిసిజి టీకాతో క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ ప్రత్యూష అన్నారు. మండల వ్యాప్తంగా క్షయ వ్యాధిపై ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి ప్రజలకు అవగాహన కల్పిస్తూ బిసిజి టీకాలను వేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి లేని భారతదేశ లక్ష్య సాధన కొరకే వయోజన బిసిసి టీకాలను భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డివారిపల్లి, ఎగువ మాచిరెడ్డిగారిపల్లె, రాచవేటి వారిపల్లెలలో పెద్దలకు టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో టిబి రాకుండా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వయోజన బిసిజి మరణాల తీవ్రతను నివారించడంలో బిసిజి టీకా చాలా సురక్షితమైనదని అన్నారు. రోగనిరోధక శక్తిని పెంచి, వయోజనులకు టిబి రాకుండా రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఎవరు ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా టీకా వేసుకోవచ్చని, 60 సంవత్సరాలు పై బడ్డ వారు, ధూమపానం అలవాటు ఉన్నవారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు (18 సం నుండి 60 సం లోపు), టిబి జబ్బుతో కోలుకున్న వారు, వారి కుటుంబ సభ్యులకు, 18 ఏళ్ల వయస్సు నుంచి తక్కువ బరువు ఉన్నవారు టీకాకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టిబి పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకులు దేవేంద్ర, ఎంఎల్‌హెచ్‌పి ప్రసూన, ఎఎన్‌ఎం కవిత, మమత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంటాక్ బహుమతులు

**ప్రజాశక్తి-కడప అర్బన్**

జిల్లాకు చెందిన విద్యార్థులకు భారత జాతీయ కళా సంస్కృతి వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) రీజినల్ స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖన పోటీలో బహుమతులు లభించాయని సంస్థ జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి తెలిపారు. శుక్రవారం విజేతల వివరాలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఢిల్లీలోని ఇంటాక్ కేంద్ర కార్యాలయం 'మై మాన్యుమెంట్ సెర్చ్' పేరిట హైస్కూలు విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించినపట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా వంద నగరాల్లో జరిగిన ఈ పోటీకి 12 వేల మంది హాజరయ్యారని తెలిపారు. కడపలో జరిగిన పోటీలో 110 మంది పాల్గొన్నారని, ఇందులో కడప నగరానికి చెందిన విద్యామందిర్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థిని 8వ తరగతికి చెందిన ఆర్.మహాలక్ష్మి, అదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బి.దీక్షిత బహుమతులు సాధించారని వివరించారు. స్థానిక బాల వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌కు చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఎన్.జియోన్ ప్రణుతి కూడా రీజినల్ స్థాయి బహుమతి సాధించినట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో (పాఠశాలలు పునః ప్రారంభించిన తర్వాత) ఆయా పాఠశాలల్లో జరిగే సమావేశంలో విజేతలకు ఈ బహుమతులు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రీజినల్ స్థాయిలో మన జిల్లాకు మూడు బహుమతులు రావడం పట్ల కన్వీనర్‌తోపాటు ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సభ్యులు జనార్ధన రాజు పాల్గొన్నారు.



విజేతల వివరాలను ప్రకటిస్తున్న చిన్నపరెడ్డి, సభ్యులు

## విభేదాలు వీడి సమన్వయంతో ముందుకు వెళతాం



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

**ప్రజాశక్తి-రామసముద్రం**

మండలం కురిజల గ్రామంలో ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు టిడిపి నాయకుల మధ్య చిన్నచిన్న విభేదాలు నెలకొన్నాయి. ఈ తరుణంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి మునివెంకటస్వామి మాట్లాడుతూ గతంలో జరిగిన పరిణామాలు అన్ని ప్రక్కనపెట్టి సమన్వయంతో ముందుకెళ్లి ఎమ్మెల్యేతో కలసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధికి సమన్వయంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఇకపై మండలంలో ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీకి కంచుకోటగా ఉన్న మండలానికి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. నేడు పార్టీ అధికారంలోకి వచ్చింది కనుక ఇలాంటి సమయంలో చిన్న చిన్న విబేధాలతో వెనకడుగు వేయకుండా నాయకులు, కార్యకర్తలు ముందుకెళ్లి పంచాయతి అభివృద్ధికి, మండల అభివృద్ధికి తమ సహకారాన్ని అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో స్థానిక సంస్థ ఎన్నికల్లో తమ సత్తా చాటి పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, శంకర్ నాయుడు, తిప్పన్న ,శివ , సిసి వెంకటరమణ పాల్గొన్నారు.

## చిగురిస్తున్న కెసి, కుందూ రైతుల ఆశలు

**ప్రజాశక్తి - చాపాడు**

గత ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో కెసి కాలువకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేయలేదు. కెసి పరిధిలో ఆరుతడి పంటలకే పరిమితం కావాల్సి వచ్చింది. ప్రస్తుతం మే నెల చివరి నుంచి రుతుపవనాలు పలకరిస్తుండటంతో వర్షాలు పడుతున్నాయి. వర్షాలు క్రమంగా పెరుగుతూ వస్తూ ఉండటంతో కెసి రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు రాజోలి ఆనకట్ట వద్ద నీటి మట్టం పెరిగి కుందూ నదిలోకి 7వేల క్యూసెక్కుల నీరు విడుదలైంది. కుందూ పరిధిలోని రైతులు పంటల సాగుకు సమాయత్తమవుతున్నారు. వరి వంగడాలను సేకరించే పనిలో నిమగ్నమౌతున్నారు. గత ఏడాది ఎగువ ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. కుందూ, పెన్నా పరిధిలో ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై విత్తనాలు, ఎరువులు సేకరించే పనిలో పడ్డారు. సకాలంలో నీరు విడుదల అయితే కెసి, కుందూ పరిధిలో మండల వ్యాప్తంగా 16వేల ఎకరాలలో వరి పైరు సాగు అయ్యే అవకాశం ఉంటుంది.

ప్రతినిధులతో పాటు టాటా స్ట్రైవ్ నుండి సీనియర్ ప్రాజెక్ట్ కన్సెల్టెన్సీ మేనేజర్ మార్కండేయులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు రాజంపేట ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో సంప్రదించాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

**ప్రజాశక్తి -ఖాజీపేట**

ప్రతి చిన్నారిని మూడేళ్లు పూర్తవ్వగానే అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని, అంగన్వాడీ కేంద్రం అమ్మబడి లాంటిదని దుంపలగట్టు అంగన్వాడీ కార్యకర్త జంపన గంగావతి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దుంపలగట్టులో 'అంగన్వాడీ పిలుస్తోంది..రా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో లభిస్తున్న సేవలను గురించి ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



ఇసుక రీచ్‌లను పరిశీలిస్తున్న అధికారులు

## ఇసుక రీచ్ పరిశీలన

**ప్రజాశక్తి-వీరబల్లి**

మండలంలోని మాండవ్యనది ఇసుక రీచ్‌లను శుక్రవారం ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కృష్ణయ్య, ఇరిగేషన్ ఎఇ, ఎస్ఐ చంద్ర మోహన్, గ్రౌండ్ వాటర్ ఎఇలు పరిశీలించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వీరబల్లి మాండవ్య రీచ్ ఒకటి, సోమవరం మాండవ్య రీచ్ రెండు, మట్లి రెడ్డివారిపల్లి మాండవ్య రీచ్ మూడు ఇసుక రీచ్‌లను అధికారులు తనిఖీ చేశారు. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ తవ్వకాల రీచ్‌లను ప్రజలు అడ్డుకున్న విషయం అడ్డుకున్నారు.ఆరు నెలల క్రిందట వేరే సంస్థ వారు అనుమతులు ఉన్నా యంటూ ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టగా అక్కడ రైతులు వ్యవసాయ బోర్లకు నీటి కొరత వస్తుందని అడ్డుకుని ఇక్కడ ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయవద్దని కోరారు.




మాట్లాడుతున్న బలిజ సేన నాయకులు

## రాయలసీమకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాలి

**ప్రజాశక్తి-కడప అర్బన్**

అభివృద్ధిలో రాయల సీమ ప్రాంతం బాగా వెనుకబడిన ఉందని, రాష్ట్ర ప్రభుత్వంలో కొత్తగా ఏర్పడే మంత్రివర్గంలో ఎక్కువ మందికి మంత్రులుగా చోటు కల్పించాలని బలిజ సేన రాష్ట్ర కార్యదర్శి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ, బలిజసేన కడప జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కె.ఎస్.నరసింహ, రాష్ట్ర మహిళా కార్యదర్శి రెడ్డి రాణి, రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అనంతరాయలు,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు అబ్బి గారి గోపాల్, రైల్వే కోడూరు నియోజకవర్గ అధ్యక్షులు సుంకర రవిచంద్ర తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కొత్త మంత్రి వర్గంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ 8 జిల్లాల నుంచి ఎక్కువ మందిని మంత్రి వర్గం లోకి తీసుకోవాలని కోరారు. ఎన్నో ఆశలతో గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి ప్రభుత్వాన్ని దించి అభివృద్ధి కోరి రాయలసీమ లో మెజారిటీ కూటమి అభ్యర్థులను గెలిపించు కోవడంలో పవన్ కల్యాణ్, బలిజలు పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గం తిరుపతిని గుర్తించి పవన్ కల్యాణ్ జనసేన పార్టీ తరపున టికెట్ ను కేటాయించడం, రైల్వే కోడూరు నియోజకవర్గం అరవ శ్రీధర్ ను గుర్తించి టిక్కెట్టు కేటాయించడం జరిగిందని చెప్పారు. ఇక్కడ వైసిపి ఎంతో బలంగా ఉన్నప్పటికీ వారిని ఎదుర్కొని ఆరవ శ్రీధర్‌ను , రాయల సీమలోని అన్ని నియోజకవర్గాల కూటమి అభ్యర్థులను గెలిపించుకోవడంలో బలిజ సేన ప్రత్యేక పాత్ర వహించిందని చెప్పారు. టిటిడిలో జరిగిన అన్యాయాలను వెలికి తీయాలన్నా, అరాచక శక్తుల అటలు కట్టించాలన్నా తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులుకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి కడప జిల్లా బలిజసేన నాయకులు పాల్గొన్నారు.



చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కిషోర్‌కుమార్‌రెడ్డి

## చంద్రబాబును కలిసిన 'నల్లారి'

**ప్రజాశక్తి-పీలేరు**

పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, తన నయుడు నల్లారి అమర్నాథ్‌రెడ్డిలు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది ఉండవల్లిలోని ఆయన నివాసంలో వారు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. అహర్నిశలు కష్టపడి అలు పెరగని పోరాటం చేస్తూ, వైసిపి అరాచక శక్తుల అక్రమాలను అడ్డుకుని అద్భుత ఫలితాలు సాధించారని చంద్రబాబు అభినందించారని అన్నారు. కష్ట కాలంలో కార్యకర్తలను కాపా డుకుంటూ పార్టీకి అండగా నిలబడి నిజాయితీగా పనిచేసి నియోజక వర్గంలో పార్టీ పరువు నిలబెట్టిన మీ కష్టం వృధా కాదని భరోసా ఇచ్చారని అన్నారు.

## లింగ వివక్ష చూపవద్దు

**మైదుకూరు :** సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే అని, లింగ వివక్ష చూపరాదని ఐసిడిఎస్ అధికారులు అన్నారు. లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో భాగంగా వారం రోజల నుంచి మైదుకూరు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జీవి సత్రం, వనిపెంట సెక్టార్ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీదేవి ఆధ్వర్యంలో లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించారు. మైదుకూరు సెక్టార్ పరిధిలోని మైదుకూరు 6వ అంగన్వాడీ కేంద్రం, వనిపెంట పెక్టార్ పరిధిలోని విశ్వనాధపురం, ఎస్సీ కాలనీలో చట్టరీత్య నేరం అనే అంశాలపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ ప్రశాంతి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# క్రైం కార్నర్



మద్యం ప్యాకెట్లను ధ్వంసం చేస్తున్న పోలీసు సిబ్బంది

## రూ.8.52 లక్షల కర్ణాటక మద్యం ధ్వంసం

**ప్రజాశక్తి -మదనపల్లె అర్బన్**

కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన రూ.8.52,720లు విలువ చేసే మద్యాన్ని శుక్రవారం ధ్వంసం చేసినట్లు మదనపల్లె ఎస్ఇబి సిఐ రమేష్‌రెడ్డి తెలిపారు. అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రాయచోటి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ శ్రీనివాస్ పర్యవేక్షణలో 79 కేసుల్లో పట్టుబడ్డ 1849 లీటర్ల కర్ణాటక మద్యం ప్యాకెట్లు, బాటిళ్లను స్థానిక చిప్పిలి వద్ద నున్న మైదానంలో ట్రాక్టర్‌తో తొక్కించి ధ్వంసం చేసినట్లు తెలిపారు.